WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 107 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | గురువారం 27 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!



## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి





## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## చినుకు జాడేది?

- రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే 14 శాతం లోటు
- ఇప్పటివరకు కురవాల్సిన వాన 53.78సెం.మీ.
- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధిక వర్షాలు
- 16 జిల్లాల్లో సాధారణం, 15 జిల్లాల్లో లోటు వర్షాలు
- వచ్చేనెల తొలి వారం వరకు అత్తెసరు వర్షాలే
- అక్కడక్కడా తేలికపాటి వానలకు అవకాశం: వాతావరణ శాఖ

హైదరాబాద్

వర్షాభావ పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్ మూడో వంతు ముగుస్తున్నా వర్షాలు మాత్రం ఆశాజనకంగా కురవడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి తక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగా అంచనాలు విడుదల చేసింది. ఈక్రమంలో సీజన్ మొదట్నుంచీ రాష్ట్రంలో అత్తెసరు వర్షాలే కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు 53.78 సెంటీమీటర్ల సగటు వర్షపాతం కురవా ల్సి ఉండగా ఇప్పటివరకు

# అంతర్జాతీయ వేదికల్లో మన ప్రతిభ

- ఒలింపిక్స్‌లో తెలంగాణ సత్తా చాటేలా కొరియా స్పోర్ట్స్ వర్సిటీతో ఒప్పందం
- దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్‌ఎస్‌యూ బృందంతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పారిస్ ఒలింపిక్స్‌లో కేఎన్‌ఎస్‌యూ అథ్లెట్లు 16 మందికి పతకాలు
- ఒప్పందం గురించి ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి



హైదరాబాద్

పల్లెలు, పట్టణాల నుంచి ఒలింపిక్ పోడియం వైపు ప్రయాణానికి తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ యంగ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీతో ఎంవోయూ చేసుకుంది. ఎంవోయూపై హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలోని అత్యున్నత క్రీడా ప్రతిభ సంస్థల్లో ఒకటైన కేఎన్‌ఎస్‌యూతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంవోయూ చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. కేఎన్‌ఎస్‌యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు 16 మంది ఉన్నారు దక్షిణ కొరియా వెళ్లినప్పుడు కేఎన్‌ఎస్‌యూ బృందాన్ని కలిసి భాగస్వామ్యంపై చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో ఎంవోయూ తెలంగాణ క్రీడా ప్రతిభకు అథ్లెటిక్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, అత్యున్నత స్థాయి విద్య విధానాలకు వారధిగా సీఎం అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా 31 పతకాలు సాధించగా అందులో



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# వేటేస్తారా... వదిలేస్తారా?

- మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్‌లో ఆసక్తికర పరిణామాలు
- డిప్యూటీ సీఎం భట్టితో కొండా మురళీ భేటీ
- కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో తనకేం సంబంధమన్న మురళీ
- అంతకుముందే ప్రజాభవన్‌కు వచ్చిన ఉత్తమ్, శ్రీధర్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి
- ఏది పడితే అది రాస్తే మర్యాదగా ఉండదని కొన్ని మీడియాలకు రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక..
- సాయంత్రం బెంగళూరుకు వెళ్లిన భట్టి... ఖర్గేను కలిసే చాన్స్
- అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే లోపు సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్



హైదరాబాద్

దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ ఊహించని మలుపులు తిరుగుతోంది. ఆమెపై వేటు వేయాల్సిందేనంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో శంఖంలో పోయడమే తరువాయి అనుకుంటున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసమైన ప్రజాభవన్ వేదికగా నాటకీయ ఘటనలు జరిగాయి. యాదృచ్ఛికమో ఏమో తెలియదు కానీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చిన మరుసటి రోజు బుధవారం భట్టి నివాసంలో కొండా మురళీ కనిపించారు. ఆయన వచ్చిన సమయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. దీంతో ఏం జరుగుతుందోననే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో కనిపించింది. కొండా



## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

# వచ్చే నెలలో కొత్త పింఛన్లు!

- దరఖాస్తు చేసుకొనేందుకు ఆరు రోజులే గడువు
- కొత్త పింఛనుదారులకు వచ్చే నెల నుంచి ఎంపిక ప్రక్రియ
- పింఛను దరఖాస్తులకు ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు
- ఇప్పటికే అర్జీలు పెట్టిన 3,00,000 మంది



హైదరాబాద్

తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పింఛనుదారుల ఎంపిక ప్రక్రియ వచ్చే నెల నుంచి ప్రారంభం కానుంది. పింఛను దరఖాస్తులకు గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెంబరు 1 నుంచి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అన్ని జిల్లాల అధికారులకు తెలియజేసింది. అర్హత కలిగిన వారందరికీ పెన్షన్ సాయం అందేలా ఎంపిక చేయాలని అధికారులు భావిస్తున్నారు. తండాలు, గూడేలు, మారుమూల గిరిజన ఎస్సీ కాలనీలు, పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల్లోని దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించింది. కొత్త పెన్షన్ కోసం ఈ నెల 9 నుంచి దరఖాస్తుల ప్రక్రియ

# ఆగస్టు 26 నుంచి సెప్టెంబరు 6 వరకు అమీర్‌పేట్ కమ్మసంఘంలో ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్!








**తెలుగు జ్యోతి ఆగస్టు 26:**
నిజాంపేట్‌లో తమ ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, ఆ చరిత్రను పునరావృతంచే దిశగా అమీర్‌పేట్‌లో అదే తరహా ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌కు ఆర్.ఎస్.బి వారు ఆగస్టు 26వ తేదీ నాడు అమీర్‌పేట్ కమ్మ సంఘంలో శ్రీకారం చుట్టారు. అమీర్‌పేట్, శ్రీనగర్ కాలనీ, బేగంపేట్, ఎస్.ఆర్ నగర్, మధురానగర్, మోతీనగర్ మరియు ఇతర పరిసర ప్రాంతాల షాపింగ్ ప్రియులు ఈ 12 రోజుల ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఎంతో ప్రయోజనకరంగా ఉండగలదని నిర్వాహకులు పత్రికా ముఖంగా తెలియజేశారు. ప్రముఖ టీవీ హోస్ట్ రష్మి గౌతం ఆగస్టు 26వ తేదీ ఉదయం 10.30 గం.లకు ఈ మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. శ్రావణమాసం సందర్భంగా కుటుంబం లోని అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబిస్తూ, సంప్రదాయ శైలి మొదలుకుని, అధునాతన శైలి ఉట్టిపడే వైవిధ్యభరితమైన ఉత్పత్తులు ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయి. అటు నాణ్యత, ఇటు పొదుపు రెండూ మేళవించిన ఈ మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఆర్.ఎస్.బి. ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చగలదని సందర్శకులు, షాపింగ్ ప్రియులు భావిస్తున్నారు.

**ఇక్కడి ఉత్పత్తుల వైవిధ్యాన్ని గమనించండి**

లేడీస్ వేర్: విస్తృత శ్రేణికి చెందిన సంప్రదాయ పట్టుచీరెలు, ఎత్నిక్ డ్రెస్ మెటీరియల్స్, ట్రెండీ డైలీ అవుట్-ఫిట్స్, పార్టీ వేర్, డైలీ వేర్ అవుట్-ఫిట్స్

మెన్స్ వేర్: ఉన్నత నాణ్యతకు చెందిన ఫార్మల్ వేర్, కాజువల్ షర్ట్స్, మన్నిక కలిగిన ట్రౌజర్స్, విలాసవం తమైన ట్రెడిషనల్ ఎత్నిక్ కలెక్షన్స్, అన్ని సందర్భాలకూ సరిపోయే వైవిధ్యభరితమైన అవుట్-ఫిట్స్

కిడ్స్ వేర్: అబ్బాయిలకు, అమ్మాయిలకు క్యూట్‌గా ఉండే కలర్స్‌తో సౌఖ్యప్రదమైన, మన్నిక కలిగిన అన్నిరకాల వయసుల వారికీ అచ్చంగా సరిపోయే దుస్తులు. హోమ్ ఫర్నిషింగ్స్: ప్రీమియం బెడ్‌షీట్స్, హుందాతో కూడిన విండో కర్టెన్స్, మృదువైన బాత్ టవల్స్, లివింగ్‌స్పేస్‌కి అందాన్ని చేకూర్చే అనేక ఉత్పత్తులు. ఆర్.ఎస్.బి యాజమాన్యం ఈ సందర్భంగా అమీర్‌పేట్, శ్రీనగర్ కాలనీ, మధురా నగర్, ఎస్.ఆర్.నగర్, బేగంపేట్, మోతీనగర్ ప్రాంతాలలోని వస్త్ర ప్రియులు ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు అమీర్‌పేట్ కమ్మ సంఘంలోని ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్ ఎగ్జిబిషన్ సేల్స్ కు విచ్చేసి, హోల్‌సేల్ ధరలకు నేరుగా ఫ్యాక్టరీ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవలసిందిగా, ఆర్థికపరమైన లబ్ధిని పొందాల్సిందిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తోంది.

# 22ఏ భూముల సమస్యపై ఉద్యృత పోరాటానికి సిద్ధం

**ప్రజల పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చడం అన్యాయం: మాధవరం కృష్ణారావు**
**ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం**
**అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం**
**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి...గుదిబండగా మారకూడదు..మాజీ మంత్రి హరీష్ రావు**





**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి) :**
కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 22ఏ భూముల సమస్యపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొని బాధితులతో భూసమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తూ, అన్ని చట్టబద్ధమైన ఆధారాలు కలిగి ఉన్న ప్రజల ఆస్తులను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో చేర్చిన భూముల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. తమ భూములకు సంబంధించిన పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తమ ఆస్తులను విక్రయించుకోలేక, బదలాయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే తాను ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తెలిపారు.

**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి**

జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలి.. కానీ ప్రజలకు గుదిబండగా మారకూడదు" అని అన్నారు. అన్ని చట్టబద్ధమైన ఆధారాలు ఉన్న భూములను 22ఏ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. భూముల విషయంలో ప్రజలను అనవసరమైన ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. అధికారులు కూడా సమస్యను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధి హరీశ్‌రావు మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, పార్కులు, ప్రజా రవాణా, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ప్రజల భూముల విషయంలో వివాదాలకు దారితీసే నిర్ణయాలు తీసుకుంటోందని నాయకులు విమర్శించారు. 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, 22ఏ జాబితాలో చేర్చిన భూములను సమగ్రంగా పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు తదితర శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భూ బాధితులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

ఇరాన్ కరెన్సీ రియాల్ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫ్రీ మార్కెట్‌లో ఒక అమెరికా డాలర్ విలువ ఏకంగా 2 మిలియన్ల (20 లక్షల) ఇరానియన్ రియాల్స్‌కు చేరింది. అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ పరిణామాలతో సుమారు 9.2 కోట్ల జనాభా ఉన్న ఆ దేశంలో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అల్ జజీరా ప్రచురించిన ఒక కథనం ప్రకారం, దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్జాతీయ ఆంక్షలు, ముఖ్యంగా అణు కార్యక్రమంపై విధించిన ఆంక్షలు ఇప్పటికే ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి. దీనికి తోడు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆ కథనం పేర్కొంది. కరెన్సీ విలువ పడిపోవడంతో దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ఈ కరెన్సీ పతనం సామాన్యుడి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యుద్ధానికి ముందు 2 మిలియన్ల రియాల్స్‌కు దాదాపు 4 కిలోల టమాటాలు, అర కిలో చికెన్, లీటర్ వంట నూనె వచ్చేవి. కానీ ఇప్పుడు అవే డబ్బులకు వాటిలో సగం కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టమాటాల ధర 71 శాతం, చికెన్ ధర 74 శాతం, వంట నూనె ధర 177 శాతం పెరిగాయి. నిత్యావసరాలకే ఈ పరిస్థితి ఉంటే, మందుల ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, ఇన్సులిన్ ధర 642 శాతం పెరిగింది. ధరల పెరుగుదలతో ప్రజలు మాంసం, చికెన్, కొత్త బట్టలు వంటివి కొనడం పూర్తిగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ కనీస వేతనం నెలకు సుమారు 166 మిలియన్ రియాల్స్ (దాదాపు 82 డాలర్లు) ఉండగా, ఖర్చులు మాత్రం ఆకాశాన్నంటాయి. టెహరాన్‌లోని ఒక రిటైల్ వ్యాపారి తన అమ్మకాలు 40 శాతం పడిపోయాయని, చాలా వ్యాపారాలు మూతపడే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ఆంక్షలు, యుద్ధం వల్ల దెబ్బతిన్న ఉత్పత్తి, అమెరికా నౌకాదళ దిగ్బంధనం, అంతర్జాతీయ మార్కెట్లకు దూరం కావడం వంటివి

## ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావాననికి ప్రతిక







**జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, పట్వారీ శశిధర్**
**కూకట్ పల్లి, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ప్రతీకలని అన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో శాంతి, సామరస్యం మరింత బలోపేతమవుతాయని తెలిపారు. మత సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మత పెద్దలు గౌస్ భాయ్, ఇస్మాయిల్, ఖైసర్, నవాజ్, షౌకత్ అలీ మున్నా, రెహ్మాన్, మున్నా, అలాగే శ్రీను నాగభూషన్, నారాయణ, రవీందర్, లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, టీం పట్వారీ సభ్యులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## విద్యార్థినుల భద్రతకు అభయ శక్తి యాప్‌పై అవగాహన



**ద్రత మన హక్కు... అప్రమత్తతే మన రక్షణ**
**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**
ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని బాపూజీ వెనకబడిన కులాల మహిళా వసతి గృహంలో ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థినులకు మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్--2 ఇన్‌చార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, పీసీ ఏవీ రమణ ఆధ్వర్యంలో సుమారు 200--250 మంది విద్యార్థినులకు 'అభయ--శక్తి యాప్ అవగాహన' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం శక్తి టీమ్ సభ్యురాలు డబ్ల్యూహెచ్సి అమ్మాజీ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరుగు తున్న నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత, అపరిచితులతో వ్యవహరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన భద్రతా సూచనలను వివరించారు.అలాగే ్రూజూూ చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, మహిళలు--చిన్నారుల భద్రతా హెల్ప్‌లైన్ నంబర్లు, శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం, అత్యవసర సమయంలో యాప్‌ను ఎలా ఉపయోగించాలి, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100, 112, 1093, 1073, 101, 181, 1930, 1091, 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని విద్యార్థినులకు సూచించారు.విద్యార్థినులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ధైర్యంగా ముందుకు రావాలని, తమకు ఎదురయ్యే వేధింపులు లేదా ఏవైనా సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని శక్తి టీమ్ సభ్యులు సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, డిసిపి శిరీష,








**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 26 (తెలుగు జ్యోతి):**

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులతో కలిసి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, షాద్ నగర్ డిసిపి శిరీష, మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ సమర్పించారు. అనంతరం ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక దువా చేశారు.ప్రేమ, కరుణ, శాంతి మార్గమే ప్రవక్త బోధన ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త బోధించిన కరుణ, దయ, ప్రేమ, శాంతి, సోదరభావం సర్వమానవాళికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని అన్నారు. ప్రవక్త చూపిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని సూచించారు.మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో జీవించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం సమాజానికి బలమైన పునాదులుగా నిలుస్తాయని అన్నారు. ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థన మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించినట్లు నాయకులు తెలిపారు. అలాగే సమాజంలో ఎలాంటి విభేదాలకు తావులేకుండా శాంతి, సోదరభావం, మతసామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవతా విలువలను పెంపొందించే విధంగా ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రేమ, కరుణ, సహనం, సేవాభావంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు


ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రెడ్డి, గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ సయ్యద్ సిరాజ్, టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రషీద్, మైనార్టీ నాయకుడు తస్లీం బాయ్, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు యువకులు ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మండలంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పర్యటన.


**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 26 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పర్యటించారు.

ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొండాపూర్ మండలం, గొల్లపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు బలిజ గూడెం అనిత నగేష్, గొల్లపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, వారి కుమార్తె వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రేమానురాగాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మల్లేపల్లి గ్రామంలో రామప్ప మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ కొండాపూర్ మండల( జర్నలిస్ట్) వారి తండ్రి తమ్మలి ప్రకాశం ఇటీవల మృతిచెందడంతో వారి నివాసానికి వెళ్లిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే తోగర్పల్లీ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లినా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి ధైర్యం చెప్పి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో మామిళ్ళ రాజేందర్ టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్, . డీ.ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, ఏం విటల్ కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్, ప్రధాన కార్యదర్శి, పి ప్రభాకర్ రెడ్డి, బాలా గౌడ్ మాజీ సర్పంచ్, నజీరుద్దీన్ నాయకులు, బుచ్చయ్య యాదవ్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్, నాయకులు రవి, కొండాపూర్ మండలం నాయకులు, మరియు, గొల్లపల్లి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు .


## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్



**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 26 (తెలుగు జ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రిన్స్ పాలస్‌లో అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎంబడి జంగయ్య యాదవ్ కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పచ్చని సంసారంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, మాజీ అధ్యక్షుడు జంగా నరసింహ, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్, చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనిగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేపల్లె శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు




**శాంతి, ప్రేమ, సోదరభావాన్ని ఆచరించాలి: బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి) :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. అరవింద్ కిశోర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, ఐక్యతతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాన్ని మరింత పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు దండుగుల యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాకినేని వినోద్, కిరణ్ గౌడ్, నల్లోల్ల రాజేందర్, శివ యాదవ్, విజయ్ కాంత్ రెడ్డి, రాకేష్ గౌడ్, అంజద్, ముస్తఫా అలీ, ఆదిల్ పఠాన్, మున్ను, దీపక్, సతీష్ పటేల్, అస్లాం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మహేంద్ర ప్యానల్ ఘన విజయం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన సంగం సభ్యులు**

**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి) :**




కూకట్ పల్లి నియోజకవర్గం, మూసా పేట సర్కిల్ కైతలాపూర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన మహేంద్ర ప్యానల్ సభ్యులు బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షుడు మహేంద్ర ఆధ్వర్యంలో ప్యానల్ సభ్యులు రమేష్‌ను శాలువాతో సత్కరించి, ఎన్నికల్లో తమ ప్యానల్ విజయానికి అన్ని విధాలుగా అండగా నిలిచి మద్దతు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ నూతన అధ్యక్షుడు మహేంద్రతో పాటు ప్యానల్ సభ్యులను అభినందించారు. కాలనీలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహేంద్ర ప్యానల్ విజయానికి అన్ని విధాలుగా సహకరించిన కూకట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌లకు కూడా నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# 22/ఏపై అమీన్‌పూర్‌లో ఆగ్రహ జ్వాలలు..

**హైడ్రా భయంతో ఉన్న ప్రజలపై మరో భారమా..?**

**29న భారీ ధర్నా.. ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధం**

అమీన్‌పూర్, ఆగస్టు 26: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

అమీన్‌పూర్‌లో 22/ఏ నిషేధిత భూముల జాబితా వ్యవహారం రోజురోజుకూ తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. సుమారు 200కుపైగా సర్వే నంబర్ల పరిధిలో ఉన్న 600 ఎకరాలకు పైగా భూమిని నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల క్రితం భూములు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకుని, ఇళ్లు నిర్మించుకుని కుటుంబాలతో నివసిస్తున్న వారి ఆస్తులు సైతం 22/ఏ జాబితాలోకి రావడంతో బాధితుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీల పెద్దలు, బాధితులు పాల్గొని 22/ఏ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల జీవితకాల సంపాదనతో కొనుగోలు చేసుకున్న భూములు, నిర్మించుకున్న ఇళ్లపై ఒక్కసారిగా అనిశ్చితి ఏర్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, తప్పుగా నిషేధిత జాబితాలో చేర్చిన భూములను తొలగించాలని డిమాండ్ చేశారు.

**600 ఎకరాలకు పైగా భూములపై ఆందోళన**

సుమారు 200కుపైగా సర్వే నంబర్లలో 600 ఎకరాలకు పైగా భూములు నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ఆయా భూముల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాండురంగారెడ్డి అన్నారు. భూములను కొనుగోలు చేసినప్పుడు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగాయని, అప్పట్లో ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఇప్పుడు సంవత్సరాల తర్వాత వాటిని 22/ఏలో చేర్చడంతో ప్రజలు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, పాత రికార్డులు, ఇతర ఆధారాలను పరిశీలించి ప్రతి సర్వే నంబర్‌ను విడివిడిగా క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. కేవలం పాత వివాదాలు లేదా కేసులను సాకుగా చూపి ప్రస్తుత భూములపై హక్కులు కలిగి ఉన్న సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.

**నారాయణరావు లేఅవుట్‌లో పాత కేసులను సాకుగా చూపొద్దు**

నారాయణరావు లేఅవుట్‌కు సంబంధించి సుమారు 40 నుంచి 50 సర్వే నంబర్లపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పాత కేసులను ఇప్పుడు సాకుగా చూపడం తగదని తుమ్మల పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. అప్పటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులు, భూముల రికార్డులు, కొనుగోలు చేసిన వ్యక్తుల పత్రాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఏళ్లుగా రిజిస్ట్రేషన్లు చేసుకుని, ఇళ్లు నిర్మించుకుని,



కుటుంబాలతో నివసిస్తున్న ప్రజలపై పాత కేసుల పేరుతో అనిశ్చితి సృష్టించడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను గుర్తించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

"అమీన్‌పూర్ అంటే హైడ్రా.. హైడ్రా అంటే అమీన్‌పూర్" అనే విధంగా ఇప్పటికే ప్రజల్లో ఒక భయం నెలకొని ఉందని తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఇళ్లు, స్థలాల విషయంలో ఎప్పుడు ఏ సమస్య ఎదురవుతుందోనని ఆందోళన చెందుతున్న ప్రజలపై ఇప్పుడు 22/ఏ నిషేధిత జాబితా రూపంలో మరో భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ నిర్ణయాలు భయాందోళనలు కలిగించేలా ఉండకూడదన్నారు. అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో వేలాది కుటుంబాలు నివసిస్తున్న నేపథ్యంలో భూముల రికార్డుల విషయంలో ఉన్న గందరగోళాన్ని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.

**కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులేనా?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పాండురంగారెడ్డి విమర్శించారు. ఒకవైపు జీవన సమస్యలు, మరోవైపు భూములు, ఆస్తులకు సంబంధించిన అనిశ్చితి సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

ప్రజలు ప్రశాంతంగా జీవించేలా ప్రభుత్వం భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన అంశాల్లో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, వాస్తవమైన భూములను మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచాలని, తప్పుగా చేర్చిన భూములను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

**బాధితుల పక్షాన నిలుస్తాం**

22/ఏ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తుమ్మల పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఏళ్ల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసుకున్న భూముల విషయంలో ఇప్పుడు సమస్యలు తలెత్తితే ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా ప్రత్యేకంగా విచారణ చేపట్టి, పత్రాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం అవసరమైతే మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

**ప్రజల సమస్యపై నాయకులంతా ఏకతాటిపై**



ఈ సమావేశంలో అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బాశెట్టి క్రిష్ణ, పటోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ 22/ఏ అంశాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోకూడదని అన్నారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో ప్రతి సర్వే నంబర్‌ను విడివిడిగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కోరారు.

**హరీష్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పోరాటం..**

22/ఏ నిషేధిత జాబితా సమస్యపై మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో ప్రజల తరపున పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. ఇప్పటికే బాధితులు తమ సమస్యను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారని, వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం అవసరమైన స్థాయిలో పోరాటం చేస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**29న భారీ ధర్నా.. ఉద్యమానికి సిద్ధం**

22/ఏ నిషేధిత జాబితా అంశంపై నిరసనగా ఈ నెల 29న అమీన్‌పూర్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తుమ్మల పాండురంగారెడ్డి ప్రకటించారు. నవ్య సర్కిల్ (గ్రీన్‌ఫీల్డ్) వద్ద నిర్వహించనున్న ఈ ధర్నాకు బిరంగూడ, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల నుంచి బాధితులు, కాలనీవాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

ప్రజల భూముల విషయంలో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే 22/ఏ జాబితాను పునఃపరిశీలించి, తప్పుగా చేర్చిన భూములను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. 22/ఏ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలకు స్పష్టత ఇస్తుందా? లేక ఈ నెల 29న అమీన్‌పూర్‌లో జరగనున్న భారీ ధర్నాతో ఉద్యమం మరింత ఉధృతమవుతుందా? అన్నది ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సారథి స్టూడియోలో ఘనంగా కొత్త సినిమా ప్రారంభం

తెలుగు జ్యోతి ఆగస్ట 26 హైద్రాబాద్ :

హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో నూతన చిత్రం షూటింగ్‌ను ఘనంగా ప్రారంభించారు. హీరో యశ్ తేజ్, దర్శకుడు చందు కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రారంభ కార్యక్రమం సినీ ప్రముఖులు, చిత్ర బృందం సమక్షంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ వ్యక్తులు తమ్మారెడ్డి భరద్వాజ, వి.ఎన్. ఆదిత్య, మామిడి హరికృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చిత్ర కథ, కథనం, నటీనటుల ఎంపికతో పాటు సాంకేతిక అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. కొత్త కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా యశ్ తేజ్ కెరీర్‌లో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని దర్శకుడు చందు తెలిపారు. సినీ రంగంలో మంచి గుర్తింపు పొందిన ప్రముఖుల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ చిత్రం ఘన విజయం సాధించాలని తమ్మారెడ్డి భరద్వాజ, వి.ఎన్. ఆదిత్య, మామిడి హరికృష్ణ ఆకాంక్షించారు. చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ, విజయాన్ని కోరుతూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఉత్సాహంతో ప్రారంభమైన ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయం సాధించాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.







## యాదగిరిగుట్టకు తీసుకెళ్లి.. మైనర్‌పై దాడి

**కేసు దర్యాప్తులో మరో నిందితుడి పాత్ర వెలుగులోకి**

**46 ఏళ్ల చిల్లె రవిని అరెస్టు చేసిన రామచంద్రాపురం పోలీసులు**

రామచంద్రాపురం, ఆగస్టు 26: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్



పరిచయం పేరుతో మైనర్ బాలికను వెంట తీసుకెళ్లడం.. యాదగిరిగుట్టలో గది తీసుకోవడం.. ఆ తర్వాత లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనలో మరో నిందితుడిని రామచంద్రాపురం పోలీసులు అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల దర్యాప్తు ప్రకారం.. మైనర్ బాలికకు సాయన్న ఏ సాయిలు ద్వారా చిల్లె రవి (46)తో పరిచయం ఏర్పడింది. 2025 ఫిబ్రవరి 13న చిల్లె రవి, సాయన్న కలిసి బాలికను యాదగిరిగుట్టకు తీసుకెళ్లినట్లు దర్యాప్తులో గుర్తించారు. అక్కడ బాలికకు దుస్తులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసిన అనంతరం ఒక గదిని తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ గదిలో చిల్లె రవి బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం సాయన్న ఏసాయిలు కూడా దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముందుగా సాయన్నను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

**ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వివరాలు**

కేసు దర్యాప్తులో సేకరించిన సమాచారం ఆధారంగా మరో నిందితుడైన చిల్లె రవి పాత్రను పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని అరెస్టు చేసి బుధవారం గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహితతో పాటు పోక్సో చట్టం, ఎస్సీ--ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదైంది. కేసు దర్యాప్తును రామచంద్రాపురం పోలీసులు కొనసాగిస్తున్నారు. మైనర్ బాలికకు సంబంధించిన అంశం కావడంతో బాధితురాలి గుర్తింపు, వ్యక్తిగత వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. కేసులోని అన్ని కోణాలను పరిశీలిస్తూ తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కేసు న్యాయస్థానం పరిధిలో ఉండటంతో నిందితులపై వచ్చిన ఆరోపణలు దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో తేలాల్సి ఉంది.

## శాంతి, సోదరభావానికి ప్రతీక మిలాద్--ఉన్--నబీ





**మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజానికి**

**ఆదర్శం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మైనార్టీ నాయకులు**

షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 26 (తెలుగు జ్యోతి):

మిలాద్--ఉన్--నబీ పర్వదినం సందర్భంగా కొత్తూరు మండలం జె.పి. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ యువజన, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అంజయ్య యాదవ్ ముస్లిం సోదరులకు మిలాద్--ఉన్--నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా నుంచి నిర్వహించిన మిలాద్--ఉన్--నబీ ర్యాలీలో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, కరుణ, దయ, సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మతాలు, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐకమత్యంతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు. మిలాద్--ఉన్--నబీ పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, సోదరభావాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, మైనార్టీ సీనియర్ నాయకుడు తస్లీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# 'అర్ ఎస్ బి ఫ్యాక్టరీ ఔట్లెట్ మెగా సేల్ " ను ప్రారంభించిన యాంకర్ రష్మీ

**అమీర్ పేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 26**

హైదరాబాద్ అమీర్‌పేట్‌లో ఆర్ ఎస్ బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌కు ఆర్.ఎస్.బి వారు అమీర్‌పేట్ కమ్మ సంఘంలో శ్రీకారం చుట్టారు. అమీర్‌పేట్, శ్రీనగర్ కాలనీ, బేగంపేట్, ఎస్.ఆర్ నగర్, మధురానగర్, మోతీనగర్ మరియు ఇతర పరిసర ప్రాంతాల షాపింగ్ ప్రియులు ఈ 12 రోజుల (ఆగస్టు 26 నుంచి సెప్టెంబరు 6) వరుకు ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఎంతో ప్రయోజనకరంగా ఉండగలదని నిర్వాహకులు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఆర్ ఎస్ బి ఫ్యాక్టరీ అవుట్ లెట్ ను ప్రముఖ టీవీ హోస్ట్ రష్మి గౌతం ఆగస్టు 26వ తారీకు బుధవారం మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా ప్రారంభించారు. శ్రావణమాసం సందర్భంగా కుటుంబంలోని అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబిం బిస్తూ, సంప్రదాయ శైలి మొదలుకుని, అధునాతన శైలి ఉట్టిపడే వైవిధ్యభరితమైన ఉత్పత్తులు ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్, మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.. అటు నాణ్యత, ఇటు పొదుపు రెండూ మేళవించిన ఈ మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ఆర్.ఎస్.బి. ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి చేర్చగలదని సందర్శకులు, షాపింగ్



ప్రియులు భావిస్తున్నారు. లేడీస్ వేర్:లి విస్తృత శ్రేణికి చెందిన సంప్రదాయ పట్టుచీరెలు, ఎత్నిక్ డ్రెస్ మెటీరియల్స్, ట్రెండీ డైలీ అవుట్-ఫిట్స్, పార్టీ వేర్, డైలీ వేర్ అవుట్-ఫిట్స్ మెన్స్ వేర్: ఉన్నత నాణ్యతకు చెందిన ఫార్మల్ వేర్, కాజువల్ షర్ట్స్, మన్నిక కలిగిన ట్రౌజర్స్, విలాసవం తమైన ట్రెడిషనల్ ఎత్నిక్ కలెక్షన్స్, అన్ని సందర్భాలకూ సరిపోయే వైవిధ్యభరితమైన అవుట్-ఫిట్స్ కిడ్స్ వేర్:లి అబ్బాయిలకు, అమ్మాయిలకు క్యూట్‌గా ఉండే కలర్స్‌తో సౌఖ్యప్రదమైన, మన్నిక కలిగిన అన్నిరకాల వయసుల వారికీ అచ్చంగా సరిపోయే



దుస్తులు లభిస్తాయన్నారు. హోమ్ ఫర్నిషింగ్స్: ప్రీమియం బెడ్‌షీట్స్, హుందాతో కూడిన విండో కర్టెన్స్, మృదువైన బాత్ టవల్స్, లివింగ్స్పేస్‌కి అందాన్ని చేకూర్చే అనేక ఉత్పత్తులు. ఆర్.ఎస్.బి యాజమాన్యం ఈ సందర్భంగా అమీర్‌పేట్ పరిసర ప్రాంతాలలోని వస్త్ర ప్రియులు ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు అమీర్‌పేట్ కమ్మ సంఘంలోని ఆర్.ఎస్.బి ఫ్యాక్టరీ అవుట్‌లెట్ ఎగ్జిబిషన్ సేల్స్ కు విచ్చేసి, హోల్‌సేల్ ధరలకు నేరుగా ఫ్యాక్టరీ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవలసిందిగా, ఆర్థికపరమైన లబ్ధిని పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్‌లో సైగ్నస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం







**తెలుగు జ్యోతి 26**

హైద్ర బాద్ హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్‌లో, పిస్తా హౌస్ వెనుక భాగంలో సైగ్నస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఘనంగా ప్రారంభమైంది. ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, స్థానిక ప్రముఖులు మరియు ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రి సేవలను ప్రారంభించి, యాజమాన్యానికి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సైగ్నస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు మరియు అనుభవజ్ఞులైన సిబ్బందితో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం సిద్ధమైంది. ఆసుపత్రి విజయవంతంగా కొనసాగుతూ మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చే 15 రోజులు బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలి.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు.
డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.
సంగారెడ్డి నియోజకవర్గం బిఎల్ఎ లు కార్యకర్తలు ముఖ్య నాయకులకు సర్ ప్రక్రియపై శిక్షణ తరగతులు.
సర్ రెండో దశపై నేడు జరుగుతున్న గ్రామ సభలకు బిఎల్ఏ లు హాజరు కావాలని దిశ నిర్దేశం.
ఆబ్సెంట్, సిట్టింగ్ ,డెత్, డూప్లికేట్,
(ఏ ఎస్ డి డి) ఓటర్ జాబితాను పునర్ పరిశీలించాలి.
అనమాలిస్ ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి.
సంగారెడ్డి నియోజకవర్గంలో 64 వేల
ఓట్ల పై స్పష్టత వచ్చేదాకా క్షమించండి.
ఇప్పటికీ ఎనిమరేషన్ అందని వారికి
తప్పనిసరిగా ఫామ్స్ సిక్స్ అందజేయాలి.
డెత్, ఆబ్సెంట్లుగా నమోదైన ఓటర్ల
ఇంటికి స్వయంగా వెళ్లి పరిశీలించండి.
ఇదే చివరి అవకాశం, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.
బిఎల్ఎ లకు, పార్టీ నాయకులు కార్యకర్తలకు కీలక సూచనలు.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 26 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం, హోటల్ జాబితా సవరణ ప్రక్రియలో ఇదే కీలకమైన చివరి అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు( బిఎల్ఏ) లకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎ లకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.







## 27న టి జె ఎ సి ధర్నాను జయప్రదం చేయండి, టి టి యు జిల్లా అధ్యక్షులు.పి ప్రసాద్.



**తెలుగు జ్యోతి దినపత్రిక 26 ఆగస్టు సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీజేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని( టిటియు) జిల్లా అధ్యక్షులు పి,ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు స్థానిక పోతేడేపల్లి పాఠశాలలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే విడుదల చేయాలని, నూతన పి.ఆర్.సిని ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం,, (సి పీ ఎస్) ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను అమలు చేయాలని, ఈ హెచ్ ఎస్ ను సక్రమంగా అమలు చేయాలని, తదితర న్యాయమైన డిమ్మల సాధన కోసం రేపు జరిగే ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చౌప్పకట్లపాలెం ప్లాటు వివాదం: కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన ఉపసర్పంచ్, సిపిఎం నాయకులు...



**అది ప్రభుత్వ స్థలం కాదు.. ప్రైవేట్ వ్యక్తులదే: బహిరంగ విచారణకు సిద్ధమా?**

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 26 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

చౌప్పకట్లపాలెం కాలనీలోని ప్రభుత్వ ప్లాటును సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై అమ్ముకున్నారంటూ కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని, ధైర్యముంటే విలేఖరుల సమక్షంలో బహిరంగ విచారణకు రావాలని సవాల్ విసిరారు.అప్పట్లో కాలనీ ఇళ్ల కోసం ఏడునూతల బుచ్చిరామారావు వద్ద ప్రభుత్వం 13 ఎకరాల 14 కుంటల స్థలంలో 13 ఎకరాల 1 కుంటకు మాత్రమే డబ్బులు చెల్లించింది. మిగిలిన 13 కుంటల భూమి బుచ్చిరామారావు పేరుతోనే ఉండి, ప్రస్తుతం ఆయన వారసుల ఆధీనంలో ఉంది.కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్న 4 సెంట్ల భూమి (పాత బావి స్థలం) ని బుచ్చిరామారావు భార్య ఏడునూతల హేమకుమారి ఏడాది క్రితం దరిశ నరేంద్రకు అమ్మారు.

**అప్పుడు పంచాయతీయే లేదు...**

ఈ ప్లాటు అమ్మకం జరిగిన సమయంలో గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ అసలు ఏర్పాటే కాలేదు.అటువంటప్పుడు సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి ఎలా కుమ్మక్కవుతారని వారు ప్రశ్నించారు.ఊరి పాఠశాలకు, గుడిగడ్డ వాగు రోడ్డుకు, పార్కుకు, గ్రామ దారులకు, పల్లె ప్రకృతి వనానికి ఎంతో భూమిని ఉచితంగా దానం చేసిన బుచ్చిరామారావు కుటుంబం 4 సెంట్ల స్థలం కోసం, రూ. 2 లక్షల కోసం కక్కుర్తి పడతారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.?9వ వార్డు సభ్యులు దారగాని నారాయణ ఈ ప్లాటును యడ్లపల్లి కోటయ్య వద్ద కొనుగోలు చేశానని ఆగస్టు 6న అధికారుల సమక్షంలో చెప్పారు.?మరోవైపు ఇది ప్రభుత్వ ప్లాటు అని, ఇంకోవైపు సర్పంచ్-ఉపసర్పంచ్‌లు అమ్ముకున్నారని కాంగ్రెస్ నేతలు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు.ముందుగా కాంగ్రెస్ ఏ వాదనకు కట్టుబడి ఉందో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామకంఠం పరిధిలోని ఆక్రమిత ప్లాట్లపై గత 5 నెలలుగా సిపిఎం అధికారులతో పోరాడుతోందని, ఎవరు ఎవరితో కుమ్మక్కై నిద్రపోతున్నారో ఆరోపణలు చేసిన వారే చెప్పాలని స్పష్టం చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సి.పి.ఎం శాఖా కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, బోయనపల్లి పున్నయ్య, 7వ వార్డు సభ్యులు కొండేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సదాసివ పేట వివా వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్.

**తెలుగు జ్యోతి దినపత్రిక 26 ఆగస్టు సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బి ఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు చింత సాయినాథ్ పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. వీరేశం స్వామి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు గందిగా రాజు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, అనిమిశెట్టి లడ్డు, కే భాస్కర్, కే రమేష్, మాతయ్య స్వామి, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,





షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్ కాలనీలోని మధు,కొత్తూరులో రాము నాయక్,అయ్యప్ప టెంపుల్ వద్ద క్రిష్ణ,తదితరుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతన గృహప్రవేశ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ బి సుధీర్,మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, జె. శ్రీనివాస్ గౌడ్,,సోమ్లా నాయక్,మాజీ ఎంపిటిసిలు కాట్న రవీందర్,మాదారం క్రిష్ణ గౌడ్,అంతిరెడ్డి గూడ సర్పంచ్ యాదగిరి,ఉపసర్పంచ్ మల్లేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొర జనార్దన్ రెడ్డి, యువ నాయకుడు శివ చారి, నాయకులు కొండారెడ్డి విష్ణుమూర్తి, సురేష్ గౌడ్, తుప్పుడు క్రిష్ణ,అవినాష్,,తదితరులు పాల్గొన్నారు.

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**కమాన్ పూర్** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డాల లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి-2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం

**కమాన్ పూర్** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిత్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

### వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి :** ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

## మాదాపూర్‌లో ఫ్రెష్ పౌల్ట్రీ ట్రేడర్స్ గ్రాండ్ ఓపెనింగ్




**తెలుగు జ్యోతి26 మాదాపూర్ :**

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఫ్రెష్ పౌల్ట్రీ ట్రేడర్స్ నూతనంగా ప్రారంభమైంది. ఘనంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపార యజమాని ముస్తాక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన పౌల్ట్రీ ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.మాదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన పౌల్ట్రీ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఫ్రెష్ పౌల్ట్రీ ట్రేడర్స్‌ను ఏర్పాటు చేసినట్లు యజమాని ముస్తాక్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపారం మరింత అభివృద్ధి చెంది ప్రజల ఆదరణ పొందాలని మన్నె గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు...



**జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 26 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

జగ్గయ్యపేట పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన (మిలాద్-ఉన్-నబీ) వేడుకల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.జగ్గయ్యపేట పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, వారితో కలిసి నడిచి సోదరభావాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, మండల రైతు, బీసీ విభాగాల అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, గుడికందుల సత్యనారాయణ, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల అనిల్ కుమార్‌కు ఘన సన్మానం సన్మానించిన గుండాల నరేందర్, నీరేటి అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ బుగ్గ శివశంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి):**




షాద్‌నగర్ తాలూకా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన గుండాల అనిల్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్‌ను గుండాల నరేందర్, నీరేటి అశోక్ తదితరులు మనస్ఫూర్తిగా అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని ఆకాంక్షించారు. అనిల్ కుమార్‌కు నూతన బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రిపోర్టర్ ప్రభాకర్ యాదవ్, నరసింహ, ఆవుల మంద బుగ్గేష్, మంచన్పల్లి శివప్రసాద్ గౌడ్, నరసింహ, బుగ్గోనీగూడ గ్రామ చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ బుగ్గ శివశంకర్, బుగ్గోనీ గూడ ఉప సర్పంచ్ బుగ్గ బేబీ అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుగ్గ నరేందర్, బుగ్గ శంకర్, బుగ్గ నరసింహ, బుగ్గ ప్రవీణ్, బుగ్గ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబీరవల్లిలో వైభవంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..లబ్ధిదారులకు అందజేసిన సర్పంచ్ చింతల




**చెరువు కోటేశ్వరరావు!...**

**డిజిటల్ టెక్నాలజీతో కూడిన క్యూఆర్/బార్‌కోడ్ పివిసి స్మార్ట్ కార్డుల అందజేత!...**

**ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు!...**

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 26 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన" కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున పెద్దబీరవల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ చింతల చెరువు కోటేశ్వరరావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఆధునిక స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... మన ప్రజా ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యాన్ని సరఫరా చేయడం వల్ల ఎంతో మంది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభిస్తోందని, వారి ఆకలి తీరుతోందని హర్షం వ్యక్తం చేశారు.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుందని నాయకులు స్పష్టం చేశారు. ఏటీఎం, పాన్ కార్డ్ మాదిరిగా ఎలాంటి ట్యాంపరింగ్‌కు వీలులేకుండా పీవీసీ మెటీరియల్‌తో, చిప్, బార్‌కోడ్ మరియు డిజిటల్ వెరిఫికేషన్ సాంకేతికతతో ఈ స్మార్ట్ కార్డులను తయారు చేయించినట్లు పేర్కొన్నారు.?ఈ స్మార్ట్ రేషన్ కార్డును స్కాన్ చేయగానే కుటుంబ సభ్యుల పూర్తి సమాచారం డిజిటల్‌గా ప్రత్యక్షమవుతుందని, దీనిలోని ఆధునిక భద్రతా ఫీచర్ల వల్ల అనర్హుల అక్రమాలకు అడ్డుకట్ట పడి, నిజమైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తలుపుల రాము, జీపీఓ బాజీ, రేషన్ డీలర్ మోర్ల అశోక్ కుమార్, గ్రామ పెద్దలు చాలగొండ్ల రామ నరసయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు గొడుగు క్రిష్ణ, ఉసికల రమేష్, దేగల వేలాద్రి, నాగటి లక్ష్మీనారాయణలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిరునోములలో వైభవంగా ఉపేందర్ - యోగిత ల కల్యాణం: నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనాయకుడు బీపీ నాయక్....



**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 26 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

చిరునోముల గ్రామ పరిధిలోని సాంబత్తిని నాగేంద్రం, కోటమ్మ దంపతుల కుమారుడు ఉపేందర్ -- యోగితల వివాహ శుభకార్యం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన యువనాయకుడు బీపీ నాయక్ నూతన వధూవరులను నేరుగా కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వేద మంత్రోచ్చారణల నడుమ నూతన దంపతులు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీపీ నాయక్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, స్థానిక ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు.?నరసయ్య శాస్త్రి, వేణుగోపాల్,రాజేష్,గోపి,మరియు ఇతర నాయకులు, గ్రామ ప్రముఖులు హాజరై నూతన జంటకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు, బంధుమిత్రుల కోలాహలంతో వివాహ ప్రాంగణం అంతా సందడిగా మారింది.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్యఅన్నదానానికి 10,116 విరాళం.. ఖమ్మం వాస్తవ్యులు బత్తుల నాగేశ్వరావు దంపతుల ఉదారత...



**పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 26 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఖమ్మం పట్టణ వాస్తవ్యులు బత్తుల నాగేశ్వరావు దంపతులు, అమ్మవారి నిత్యఅన్నదాన పథకానికి ?10,116 విరాళంగా అందజేశారు. ఈ విరాళం చెక్కు/నగదును ఆలయ చైర్మన్ చుంచు రమేష్‌కి వారు నేరుగా అప్పగించారు.విరాళం అందించిన దంపతులకు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను దాతలకు గౌరవపూర్వకంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి జీ.వీ.డీ.ఎన్. లీలా కుమార్ అధికారికంగా తెలియజేశారు.

# సర్వే ఆఫ్ ఇండియా ప్లాట్లపై వివాదం!

## సరిహద్దులు తేల్చిన రెవెన్యూ అధికారులు.. 11/37లో ప్లాట్లు లేవని స్పష్టీకరణ..

## "రౌడీలతో దౌర్జన్యం చేసి కంటైనర్లు పెట్టే ప్రయత్నం"

## మా ప్లాట్లకు రక్షణ కల్పించాలి: యజమానులు





**శేరిలింగంపల్లి, ఆగస్టు26(తెలుగుజ్యోతి ).**

మాదాపూర్ ఖానామెట్ గ్రామ పరిధిలోని సర్వే ఆఫ్ ఇండియా లేఅవుట్ ఉత్తర భాగంలోని ప్లాట్ల విషయంలో నెలకొన్న వివాదానికి రెవెన్యూ అధికారులు తెరదించారు. సర్వే ఆఫ్ ఇండియా లేఅవుట్‌లోని ప్లాట్ నంబర్లు 494 నుంచి 504 వరకు సర్వే నంబర్ 11/21, ఖానామెట్ గ్రామ పరిధిలో ఉన్నాయని ప్లాట్ యజమానులు జి. ప్రకాశ్‌రెడ్డి, సురేష్‌కుమార్ తెలిపారు. కూకట్‌పల్లికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వే నంబర్ 11/37లోని (ఐదు ఎకరాల) స్థలంలో సర్వే ఆఫ్ ఇండియా ప్లాట్లకు హక్కులు ఉన్నాయంటూ వివాదం సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. తమ ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశించి రౌడీల సాయంతో దౌర్జన్యంగా కంటైనర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడంతో గత డిసెంబర్ 25న మాదాపూర్ డీసీపీకి ఫిర్యాదు చేసినట్లు యజమానులు తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు మాదాపూర్ సీఐ ద్వారా శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు లేఖ రాయగా.. సుమారు ఎనిమిది నెలల అనంతరం ఈ నెల మొదటి వారంలో రెవెన్యూ అధికారులు గిర్దావర్, సర్వేయర్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించి సరిహద్దులను నిర్ణయించినట్లు ప్లాట్ యజమానులు తెలిపారు. 11/21, 11/30 సర్వే నంబర్ల పరిధిలోనే తమ ప్లాట్లు వస్తాయని, 11/37 సర్వే నంబర్ తమ ప్లాట్ల పరిధిలోకి రాదని ప్లాన్‌తో సహా రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారని వారు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు సరిహద్దులు స్పష్టం చేసిన నేపథ్యంలో ఇకనైనా మాదాపూర్ పోలీసులు తమ ప్లాట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోకుండా, తమకు రక్షణ కల్పించాలని ప్లాట్ యజమానులు కోరారు. చట్టబద్ధంగా తమ ప్లాట్లకు రక్షణ గోడ నిర్మించుకునేందుకు పోలీసులు సహకరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శేరిలింగంపల్లిలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే కేటాయించాలి

**ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన పేదలకు అందించాలి**
**ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి**
**ఇళ్ల కేటాయింపు జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఇంచార్జ్ సంగీత**





**మియాపూర్, ఆగస్టు 26 (తెలుగుజ్యోతి):**


శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే కేటాయించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ డిమాండ్ చేసింది. పార్టీ ఇన్‌చార్జ్ కుప్పాడి సంగీత ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లిలో ఇళ్లు లేని నిరుపేదలు గత మూడేళ్లుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి అర్హులైన పేదలకు తక్షణమే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గువ్వల శివశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ప్రభుత్వంతో పాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సత్య, శోభ, నారాయణమ్మ, బేగం, బీ. రాజు, కవిత తదితరులు పాల్గొన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు తెలిపారు.

# ప్రభుత్వాలు అప్రమత్తం కాకపోతే ఏఐతో భారీ ప్రమాదం.. హెచ్చరించిన బిల్ గేట్స్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టంచేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికతవల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" చేయాలని, ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి









కిషన్ నాయక్ దంపతులకు ఘన సన్మానం

**కొత్తూరు, ఆగస్టు 26 (తెలుగు జ్యోతి):**

కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్లావత్ కిషన్ నాయక్ కుమారుడు రాము నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

**కిషన్ నాయక్ దంపతులకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా కిషన్ నాయక్ దంపతులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాటి గడ్డ తండా గ్రామ సర్పంచ్ గబ్రు చౌహాన్, తాటిగడ్డ తాండ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్, రిపోర్టర్, జె మధుసూదన్ గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు జె. శ్రీను గౌడ్, మాదారం నర్సిమ గౌడ్, సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీలు కాట్న రవీందర్, మాదారం కృష్ణ గౌడ్, చాకలి దాని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజూ ఉప సర్పంచ్ రాణి గోపాల్ నాయక్, నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు శివ చారి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రూప్సింగ్, మరియు రవి నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ నగర్ కాలనీ భూములకు 22A నుండి విముక్తి ప్రజలకు హక్కులు కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్..







కూన రవికుమార్ కు ఘన సత్కారం చేసిన కాలనీవాసులు.

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి బీఆర్ నగర్ లేఅవుట్ తొలగింపులో ఎమ్మెల్యే కూన రవికుమార్ విశేష కృషి చేశారు దాని ఫలితంగా నేడు ప్రజలకు హక్కులు దక్కాయి.. కృతజ్ఞతగా ఘన సత్కారం -- మౌలిక వసతులు, శివకేశవ ఆలయానికి 10 సెంట్ల స్థలంపై వినతి అన్ని సమస్యలను అతి త్వరలో పరిష్కరించే బాధ్యత నాది" -- కూన రవికుమార్ హామీ దశాబ్ద కాలంగా 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉండిపోవడంతో అనేక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించిందని బీఆర్ నగర్ వాస్తవ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ భూములపై హక్కులను సాకారం చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఆమదాలవలస శాసనసభ్యులు, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ కృతజ్ఞతగా బీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిరు సత్కారం నిర్వహించారు. దశాబ్ద కాలంగా బీఆర్ నగర్ లేఅవుట్ 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో అక్కడి ప్రజలు తమ సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతులు పొందలేకపోవడంతో పాటు, అవసరార్థం స్థలాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, రిజిస్ట్రేషన్ చేయించుకో వడం వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూములు ఉన్నప్పటికీ వాటిపై పూర్తి స్థాయిలో హక్కులు అనుభవించలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను అప్పట్లో అధికారంలో లేకపోయినప్పటికీ కూన రవికుమార్ గుర్తించి, బీఆర్ నగర్ లేఅవుట్‌ను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. అయితే అనంతరం వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఈ సమస్యకు సరైన పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. 2024లో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ నగర్ సమస్యను ప్రధాన సమస్యగా పరిగణించిన కూన రవికుమార్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సమస్య పరిష్కారానికి కృషి చేశారని వారు తెలిపారు. ఏడాది వ్యవధిలోనే బీఆర్ నగర్ లేఅవుట్‌ను 22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించడంలో కీలక భూమిక పోషించి, ప్రజలకు తమ భూములపై హక్కును కల్పించారని సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ నగర్ వాస్తవ్యులు తమ ఆనందాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ కూన రవికుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం "మా భూమిపై మాకు హక్కును కల్పించిన మీరే, ఇప్పుడు మా ప్రాంత అభివృద్ధికి కూడా అండగా నిలవాలి" అంటూ ప్రజలు తమ తదుపరి అవసరాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక వసతులపై వినతిపత్రం బీఆర్ నగర్ లేఅవుట్‌లో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను కల్పించాలని బీఆర్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కూన రవికుమార్ వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా బీఆర్ నగర్ వాస్తవ్యుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని శివకేశవ ఆలయ నిర్మాణం కోసం 10 సెంట్ల స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కూడా వినతిపత్రంలో కోరారు. అన్ని సమస్యలను అతి త్వరలో పూర్తి చేసే బాధ్యత నాది"సంక్షేమ సంఘం సభ్యులు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన కూన రవికుమార్ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి స్పందించారు. బీఆర్ నగర్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇప్పటికే 22-ఏ సమస్యను పరిష్కరించిన తరహాలోనే ఇకపై కూడా ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. బీఆర్ నగర్‌కు సంబంధించిన అన్ని సమస్యలను అతి త్వరలో పరిష్కరించే బాధ్యత తనదేనని కూన రవికుమార్ హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు, శివకేశవ ఆలయ నిర్మాణానికి సంబంధించిన స్థల సమస్యను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. దీంతో బీఆర్ నగర్ వాస్తవ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ భూములపై హక్కు సాధించినట్లే తమ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూన రవికుమార్ చొరవ చూపుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పాత్రుని పాపారావుకు ఘన సత్కారం ఇటీవల అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ మెంబర్‌గా ఎంపికైన పాత్రుని పాపారావు ని కూడా ఈ సందర్భంగా కూన రవికుమార్ సత్కరించి అభినందించారు. ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్తకోట శ్రీహరి, ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి హరిబాబు, అధ్యక్షులు పాత్రుని పాపారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, స్థానిక పెద్దలు, బీఆర్ నగర్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

భూమిపై హక్కు కల్పించిన నాయకుడికి కృతజ్ఞతలు తెలిపిన బీఆర్ నగర్ ప్రజలు.. ఇక మౌలిక వసతులు, ఆధ్యాత్మిక కేంద్రంతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న బీఆర్ నగర్ ప్రజలు అన్నారు

## కొండాపూర్ మండలంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పర్యటించారు.







గొల్లపల్లిలో నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

మల్లేపల్లి, తొగరుపల్లిలో ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 26 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు బలిజ గూడెం అనిత నగేష్ గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు వారి కుమార్తె ఇటీవల వివాహం చేసుకున్న సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రేమానురాగాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మల్లేపల్లి గ్రామంలో తమ్మలి రామప్ప మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ కొండాపూర్ మండలం జర్నలిస్టు ,వారి తండ్రి తమ్మలి ప్రకాశం ఇటీవల స్వర్గస్తులైన రూ ఈ సందర్భంగా రా తమ్మలి రామప్ప నివాసానికి వెళ్లిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ్మలి ప్రకాశం చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తొగర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి తండ్రి ఇటీవల మృతి చెందిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి నా సంగారెడ్డి శాసనసభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మామిళ్ల రాజేందర్ టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, ఎం విటల్ కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ కార్యదర్శి, పి ప్రభాకర్ రెడ్డి బి.ఆర్.ఎస్ నాయకులు, బాలా గౌడ్ మాజీ సర్పంచ్, ఎండి నజీరుద్దీన్ పంచాయతి మాజీ సభ్యులు, దీ=హా మండల మైనార్టీ నాయకులు, బుచ్చయ్య యాదవ్, పాస్టర్ సురేష్, కొండాపూర్ మండలం నాయకులు, గొల్లపల్లి, మల్లేపల్లి, తోగార్పల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఆరుగురు స్పాట్ డెడ్

**హైదరాబాద్ :** హైదరాబాద్- విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్- విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు రైట్ యాక్సిడెంట్ కాకా.. ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223